ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.06-07-2025 సమయం 18.10 గంటలు

**ముఖ్యాంశాలు**

1. లక్ష కోట్ల రూపాయలతో డ్వాక్రా మహిళలకు రుణాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.
2. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక ను ఉచితంగా సరఫరా చేస్తున్నట్లు రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ తెలిపారు. రాష్ట్రంలో తొలి విడతగా 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసినట్లు రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.
3. శాంతి, సహనం, త్యాగానికి ప్రతీకగా నిలిచే మొహర్రం ను ముస్లిం సోదరులు ఈ రోజు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకుంటున్నారు.
4. తెలంగాణ వ్యాప్తంగా రేపు అనేక జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది.

..................................................

**ఎస్ పి ముఖర్జీ జయంతి :**

కేంద్ర మాజీ మంత్రి, జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు హైదరాబాదులోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభివర్ణించారు. ఒకే దేశం, ఒకే చట్టం, ఒకే

ఎన్నిక ఉండాలనే సిద్ధాంతాన్ని శ్యామా ప్రసాద్ ముఖర్జీ ప్రతిపాదించారని రామచంద్ర రావు అన్నారు..

డెస్క్

**ఇందిరమ్మ ఇండ్లు :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు కోసం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని రెవెన్యూ, గృహ నిర్మాణా, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కొత్తగూడెంలో లక్షీదేవిపల్లి, సుజాత నగర్, పాల్వంచ, చుంచుపల్లి మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, ఇండ్ల స్థలాల పట్టాలను ఆయన పంపిణీ చేశారు. లక్ష్మీదేవిపల్లి మండలం సీతారాంపురం, చింతపెంటిగూడెంలో  హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాలకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తొలిఏకాదశి రోజున ఆడబిడ్డలకు ఇందిరమ్మ ఇండ్ల  మంజూరు పత్రాలు ఇవ్వడం సంతోషదాయకమని తెలిపారు. మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 4.50లక్షల ఇల్లు ఇస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పాల్గొన్నారు.

**పొంగులేటి శ్రీనివాసరెడ్డి బైట్ ............**

PTC- B.KGM

**బాబు జగ్జీవన్ రామ్ నివాళి**

బాబూ జగజ్జీవన్ రామ్ బలహీన వర్గాల అభివృద్ధి కోసం అలుపెరుగని కృషి చేసిన దార్శనికుడని, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. స్వాతంత్ర్య సమర యోధుడిగా, సంఘసంస్కర్తగా, ఉప ప్రధానమంత్రిగా దేశానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయని పేర్కొన్నారు. ఎన్నో సంస్కరణలను ప్రవేశపెట్టిన జగజ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా మంత్రి ఆయనకు నివాళులు సమర్పించారు.

డెస్క్

**జిహెచ్ యం సి సర్వే :**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో జిహెచ్ యం సి ఆస్తులకు సంబంధించి సర్వే నిర్వహించనున్నారు. చార్మినార్, ఖైరతాబాద్, సికింద్రాబాద్, శేరిలింగంపల్లి జోన్ల పరిధిలో స్థిరాస్తులు, ఓపెన్ ప్లాట్ల లే అవుట్లు, పార్కులు, ఖాళీ స్థలాలు, కమ్యూనిటీ హాల్స్ సహా అన్ని వివరాలను సర్వే చేయించనున్నారు. సర్వే డిజిటలైజేషన్ కోసం కన్సల్టేన్సీ ల నుంచి జిహెచ్ యం సి టెండర్లు ఆహ్వానించింది.

డెస్క్

**వాతావరణం :**

తెలంగాణలోని పలు జిల్లాల్లో రేపు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ పేర్కొంది. అదిలాబాద్,ఆసిఫాబాద్, మంచిర్యాల భూపాల్ పల్లి, ములుగు జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది.ఈరోజు హైదరాబాద్ సహా దాదాపు అన్ని జిల్లాల్లో మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదరుగాలులు వీస్తాయని తెలిపింది.

డెస్క్

**ప్రత్యేక రైళ్ళు :**

ప్రయాణీకుల రద్దీ దృష్ట్యా పలు ప్రాంతాలకు 48 ప్రత్యేక రైళ్ళను నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. జూలై నుంచి సెప్టెంబర్ 30 వరకు వివిధ రోజులలో ఈ ప్రత్యేక రైళ్ళు అందుబాటులో ఉంటాయి. తిరుపతి-హిస్సార్ మధ్య బుధ, ఆది వారాల్లో 12 రైళ్ళు, కాచిగూడ-తిరుపతి మధ్య గురు, శుక్ర వారాల్లో 8 రైళ్ళు, నర్సాపూర్ –తిరువణ్ణామలై మధ్య బుధ, గురు వారాల్లో 16 రైళ్ళు రాకపోకలు సాగించనున్నాయి.

డెస్క్

**ఏకలవ్య :**

గురువుపై అపార భక్తిని చాటి తన బొటన వేలును త్యాగం చేసిన ఏకలవ్యుడు నేటి విద్యార్థులకు ఆదర్శమని రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేద్ ఉల్లా కొత్వాల్ అన్నారు

ఏకలవ్యుడి జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ లో ఏకలవ్యుడి విగ్రహానికి కొత్వాల్ తో పాటు పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేద్ ఉల్లా కొత్వాల్ మాట్లాడుతూ ఏకలవ్యుడి చరిత్ర మహోన్నతమైనదని ఆయనను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

**Byte: రాష్ట్ర మైనార్టీ కార్పొరేషస్ చైర్మస్ ఒబేద్ ఉల్లా కొత్వాల్**

**పిటిసి**

**యూరియా :**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతు భరోసా, రుణమాఫీ పథకాల అమలుతీరు ఎన్నో లోపాలమయంగా ఉందని, సకాలంలో రైతులకు ఎరువులు సరఫరా కావడం లేదని మాజీ మంత్రి కె తారకరామారావు ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా 1.94 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల అవసరం ఉందని, అందుకు అనుగుణంగా ప్రభుత్వం స్పందించటం లేదన్నారు. యూరియా బ్లాక్ మార్కెట్ కు యూరియా తరలిపోతున్నా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవట్లేదని, యూరియా కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని కె.తారక రామారావు డిమాండ్ చేశారు.

డెస్క్

**భట్టి విక్రమార్క :**

పేదల సొంతింటి కల సాకారం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనతోనే సాధ్యమవుతుందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా మధిరలో పర్యటించిన ఆయన.. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఇల్లు లేని పేదలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.22,500 కోట్ల రూపాయల వ్యయంతో 4.50లక్షల ఇందిరమ్మ ఇళ్లను తొలి ఏడాదిలోనే మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో 1.20కోట్ల కుటుంబాలు ఉంటే.. దాదాపు 93లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇచ్చి వారికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే 56 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు తెలిపారు. రూ.8వేల కోట్లతో

నిరుద్యోగుల కోసం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టామన్నారు. రైతుభరోసా కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రూ.17,500 కోట్లు చెల్లించిదని చెప్పారు. రూ.లక్ష కోట్ల రూపాయలతో డ్వాక్రా మహిళలకు రుణాలు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. రూ.6.45 కోట్ల రూపాయలతో మధిరలో చేపట్టిన అంబారుపేట పెద్ద చెరువు ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులకు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు.

**బైట్ భట్టి విక్రమార్క ............**

డెస్క్

**మొహర్రం :**

శాంతి, సహనం, త్యాగానికి ప్రతీకగా మొహర్రం నిలుస్తుంది. మహమ్మద్ ప్రవక్త మనవడు హజరత్ ఇమామ్ హుస్సేన్ త్యాగాన్ని గుర్తు చేసుకునే సందర్భంగా ముస్లిం సోదరులు మొహర్రం నిర్వహించుకుంటారు. మొహర్రం హిందూ, ముస్లింల సాంస్కృతిక ఐక్యతకు చిహ్నంగా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ పాతబస్తీలో మొహరం ఊరేగింపు డబీర్ పురాలోని బిబికా ఆలం నుంచి మొదలై చార్మినార్ మీదుగా కొనసాగుతోంది. ఈ ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 3 వేల మంది పోలీసులు భద్రతను పర్యవేక్షించారు.

డెస్క్

ఇసుక :

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక ను ఉచితంగా సరఫరా చేస్తున్నట్లు రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు... మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గంలో ఈరోజు మంత్రి పర్యటించారు.. ఈ సందర్భంగా చెన్నూరులో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఇసుక అక్రమ రవాణా ద్వారా 3వేల కోట్ల రూపాయలు ప్రభుత్వా ఆదాయానికి నష్టం వచ్చిందని, ప్రస్తుతం దానిని కట్టడి చేసి, ప్రభుత్వా ఆదాయం పెంచేందుకు కృషి చేస్తున్నామని మంత్రి వివేక్ తెలిపారు..

పిటిసీ..మంచిర్యాల జిల్లా

**కృష్ణా జలాలు :**

రాష్ట్రం ఏర్పడిన తర్వాత కృష్ణా నదిలో అతి తక్కువ జలాలను వాడుకున్నది రేవంత్ రెడ్డి ప్రభుత్వం మేనని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. తాత్కాలిక ఒప్పందం మేరకు 34 శాతం నీటి వాటా ఉంటే,గత ఏడాది 28% వాటా మాత్రమే వినియోగించుకున్నారని ఆంధ్రప్రదేశ్ కి అదనంగా 65 టిఎంసిల జలాలను విడుదల చేశారని హరీష్ రావు ఆరోపించారు.

డెస్క్